మనుష్యుని అది తయారుచేయును. అది అతని నిగ్రహశక్తిని కేవలము పాడుచేయును. అందువలన త్రాగుడు కలవాటయినవాడు త్రాగుబోతుల యొక్కయు, మద్యపానము యొక్కయు సహవాసము నాశించును. అట్లే వ్యభిచరించు వాడుకూడా, వ్యభి చరించువాడు మునుపటివలె మరెన్న డును ఉండలేడు, అతని ప్రవర్తన మునుపటివలె యుండలేదు, దొంగ తనము చేయువాడు, జూదగాడు వాని నైతిక ప్రవర్తనను కేవలము పతనము చేసికొన్నవాడు. నిష్కపటముగా జీవించుచున్నవాడు దొంగిలగా అతడు దొంగయగును, పాపము చేయువాడు ఆ క్రియను జరిగించగా పాపియగును. పాపము నీ ప్రవర్తనను కేవలము నాశనము చేయును. నీ ప్రవర్తనను బట్టి అది నిన్ను పట్టుకొనును.

úeÚ #ûjáITbÍ|ŸeIT ú
_&f¦\yÉ`qI• |Ÿ³I¼-qIqI,విగ్ర

రాధన చేయరాదనియు, అది పాపమ నియు, దేవునికి హేయమైన క్రియ యనియు నిజదేవుడు మానవులను ఆజ్ఞాపించిన తరువాత, "నీ దేవుడనైన యెహోవానగు నేను రోషము గల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుదును" అని ఆయన పలికెను (నిర్గమ 20:) తలిదండ్రుల పాపమును బిడ్డలమీదికి దేవుడు రప్పించుటలేదు కాని తల్లిదండ్రులు పాపము చేయగా దాని ఫలమును ఒక్కోసారి అమాయకులైన బిడ్డలు భరించవలసి వచ్చును, తండ్రి గాని తల్లిగాని పాపపు జీవితమును గడుపుచుండగా బిడ్డలు దానిని బట్టి అనేక శ్రమల నెదుర్కొనుటయే గాక అనేకసార్లు తలిదండ్రుల పాపపు జీవితమునే వారుకూడ అనుకరించె దరు. పొగత్రాగు తలిదండ్రులను బట్టి పిల్లలు పొగత్రాగుట నేర్చుకొందురు. మద్యపానమును సేవించు తలిదండ్రు లను బట్టి పిల్లలు త్రాగుడు కలవాటు పడుదురు. అట్లే అన్ని చెడ్డ అలవాట్లు కూడా... తలిదండ్రులను బట్టి పిల్లలు నేర్చుకొందురు. నీవు చేయు పాపము



నీ పిల్లలలో పట్టుబడును.

**పాపము నిన్ను తీర్పు దినమందు తప్పక పట్టి యిచ్చును, నరకములో ప్రవేశింపజేయును.** మానవులు చేయు కొన్ని పాపములు ఇక్కడ, ఈ భూమి మీద కనబడక పోవచ్చును. అయితే నీవు చేయు పాపము నీ ముఖములోను, శరీరములోను, నీ ప్రవర్తనలోను, నీ బిడ్డలలోను కనబడుట మాత్రమే కాదు. అంత్యదినమందు నీవు దేవుని న్యాయ సింహాసనము యెదుట నిలబడి లెక్క అప్పగించవలసి యున్నది. "ఎందు కనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైననుసరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడు ను పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" అని దైవవేదము చెప్పు చున్నది (2 కొరింధి :17). మరియు గొప్పవారేమి, కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము యెదుట నిలువబడుదురు. అప్పుడు గ్రంథ ములు విప్పబడును; మరియు జీవ గంధ్రమను వేరొక గ్రంథము విప్పబడును. ఆ గ్రంథములయందు వ్రాయబడి యున్నవాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందుదురు... ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడ వేయబడును (ప్రకటన 20:12-15). నీ పాపమును బట్టి నీ పేరు జీవగ్రంథ మందు కనబడకపోవును. జాగ్రత్త పడుము. నీ పాపము నరకములో నిన్ను పట్టి యిచ్చును.

**పాపము నుండి రక్షింపబడు విధానము :** అయితే పాపము నుండి రక్షింపబడే విధానము లేదా? తప్పక యున్నది. యేసుక్రీస్తే పాపమునకు విరుగుడు. ఆయనే మన రక్షణ మార్గము. కాటువేయుచున్న విష సర్పముల బారి నుండి తప్పించుకొను నిమిత్తము మోషే చుసి యెత్తిన ఇత్తడి సర్పమును ఇశ్రాయేలీయులు చూడ వలసి వచ్చెను. వారు దానిని చూచి జీవించిరి. పాపముచే కాటు

వేయబడిన మానవులు యేసుక్రీస్తు వైపు చూచిన యెడల జీవించగలరు. ఆయన మనకు బదులుగా సిలువవేయబడెను. ఎందుకనగా మన మాయనమందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను దేవుడు మనకోసము పాపముగా చేసెను (2కొరింథీ :5:21).

**క్రీస్తు పిలుపు :** పాపము మనలను వెనుక నుండి తరుముచుండిన యెడల మనము ఆదరణకొరకు, రక్షణకొరకు క్రీస్తునొద్దకు పరుగెత్తి వెళ్లవచ్చును. ఆయన మన యెడల జాలి చూపును. అందువలన ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్తమైన వారలారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును అని యేసు పాపులైన మానవులను ఆహ్వానించు చున్నాడు (మత్తయి 11: 28). పాపిని పాపము నుండి రక్షించుటకు బైబిలులో అట్టి ఆహ్వానములను, వాగ్దానములను దేవుడు ఎన్నింటినో మనకొరకు ఉంచెను. ఆదాము హవ్వలు ఏదేనులో పాపము చేయగా, "నీవెక్కడ ఉన్నావు?" అని పిలుచుచు దేవుడు వారిని వెదకుచూవచ్చెను. ఆయన ఈనాడు నీ కొరకు వెదకుచున్నాడు, నీవెక్కడ ఉన్నావు? అని నిన్ను పిలుచుచున్నాడు. 'భూదిగంతముల నివాసులారా; నావైపుచూచి రక్షణ పొందుడి. దేవుడను నేనే, మరి ఏదేవుడును లేడు' అని యెషయా 4:22లో ఆయన మనలను పిలుచుచున్నాడు, నా యొద్దకు వచ్చు వానిని నేనెంతమాత్రము బయటికి త్రోసివేయను అని యేసుక్రీస్తు చెప్పుచున్నాడు (యోహాను 6:27). చిన్నబిడ్డలను ఆటంకపరచక వారిని నాయొద్దకు రానియ్యుడి, దేవుని రాజ్యము ఈలాటివారిదే అని ఆయన చెప్పుచున్నాడు (లూకా 18:16). "నేనే అల్ఫాయు, ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొనువానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా ఇత్తును, జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును; నేనతనికి దేవుడనై యుందును, అతడు నాకు కుమారుడై యుండుదు" అని ప్రకటన



21:6,7లో ఆయన మరల మనలను పిలుచుచున్నాడు.

**ఆయనకు లోబడాలి :** పాపియైన మిత్రుడా, ఆయన పిలుపునకు లోబడే బాధ్యతనీదే. పాపియైనవాడెవడును దేవునియొద్దకు రాకుండా ఎన్నడు రక్షించబడలేదు. తప్పిపోయిన కుమారుడు లేచి తన తండ్రి యొద్దకు వెళ్లి క్షమాపణను కోరెను. రక్షించబడుటయనగా క్రీస్తునొద్దకు వెళ్లుట. "నాకాడి సుళువును, నాభారము తేలికయై యున్నది" అని ఆయన చెప్పెను. నీవు ఆయన యొద్దకు వెళ్ళిన యెడల ఆయన నీకు విశ్రాంతి దయచేయును.

పాపముతోను, దుష్టత్వముతోను నిండియున్న ఈలోకము నీకు విశ్రాంతి దయచేయుట అసంభవము, ప్రతి సంవత్సరము వేలకొలది ప్రజలు ఎందుకు ఆత్మహత్య చేసికొనుచున్నారు? వేలకొలది ప్రజలు మతి చలించి ఎందువలన తిరుగుచున్నారు? వారు విశ్రాంతిని, నిజమైన విశ్రాంతిని కనుగొన లేక పోవుటవలననేకదా. మన పూర్వీకులు బండలపై, వట్టినేలపై పండుకొనినను నిద్రించగలిగేవారు. అయితే నేడు మనము మెత్తని పశువులమీద పండుకొనినను నిద్రపోలేక పోవుచున్నాము. ఎందువలన? విశ్రాంతి కనుగొనలేక పోయినందు వలన, అవును ""దుష్టులకు నెమ్మదియుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు" అను సత్యమును అందుకే యెషయా ప్రవక్త పలికెను (యెషయా 7:21).

వారికున్న ధనమునుబట్టి తాము విశ్రాంతి పొందుదుమని కొందరు తలంచెదరు. వారు తమ ధనమునకు బానిసలే. ధనవంతుల మిత్రులు వారి స్నేహముకంటె ధనమును ఎక్కువ ఆపేక్షింతురు. తలిదండ్రుల యొక్కయు, భార్యాబిడ్డల యొక్కయు ప్రేముండిన విశ్రాంతిదొరుకునని అనేకులు తలంచెదరు. ఇది అత్యవసరమే అయినను వారిప్రేమ నీపాపపు భారమును తొలగించలేదు, నీభారమును యేసుక్రీస్తు ఒక్కడే తేలిక చేయగలడు, నీ భారమును ఆయన యొద్దకు తీసికొని వెళ్లుము. అప్పుడు

